వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, డిసెంబరు 19, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మెస్సీ ఈవెంట్ ఎఫెక్ట్.. పరువు నష్టం కేసు పెట్టిన గంగూలీ

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కోల్‌కతా సైబర్ పోలీసులను ఆశ్రయించాడు. తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారంటూ ఓ వ్యక్తిపై గురువారం ఆయన ఫిర్యాదు చేశాడు. అర్జెంటినా ఫుట్‌బాల్ ఫ్యాన్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న ఉత్తమ్ సాహా అనే వ్యక్తి తనపై నిరాధారమైన, అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని గంగూలీ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. కోల్‌కతా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ అయిన లాల్‌బజార్‌కు గంగూలీ ఈ-మెయిల్ ద్వారా ఈ ఫిర్యాదును పంపాడు. ఉద్దేశపూర్వకంగానే సదరు వ్యక్తి తనపై తప్పుడు, హానికరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని, దీనివల్ల తాను మానసికంగా ఇబ్బంది పడుతున్నానని ఆవేదన వ్యక్తంచేశాడు.





## భారత్ ఆర్థికంగా పురోగమిస్తోంది..

ఒమన్‌లో భారతీయ విద్యార్థులతో మోదీ సంభాషణ

ఒమన్‌తో భారత బంధం బలోపేతం అయింది

ఒమన్‌లో భారతీయ విద్యార్థులతో మోదీ సంభాషణ

2లో



## "జి రామ్ జి" వివాదం.. బెంగాల్ స్కీమ్‌కు మహాత్మా గాంధీ పేరు..

కేంద్రం, ప్రతిపక్షాల మధ్య 'జి రామ్ జి' చట్టం..

ఉపాధి హామీ చట్టంలో మహాత్మా పేరు తీసేశారని ప్రతిపక్షాల ఆగ్రహం..

బెంగాల్ పథకానికి "మహాత్మా గాంధీ" పేరు పెడతామన్న మమతా బెనర్జీ..



## ఏనాటికైనా సత్యమే గెలుస్తుంది

నేషనల్ హెరాల్డ్ కేసులో గాంధీ కుటుంబాన్ని వేధించే కుట్ర: మీనాక్షి నటరాజన్

రాహుల్, సోనియాలపై అక్రమ కేసులు బీజేపీ రాజకీయ వేధింపులే: మహేశ్‌గౌడ్

బీజేపీ కార్యాలయం వద్ద నిరసనకు కాంగ్రెస్ యత్నం.. అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్: నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో బీజేపీ రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతోందని తాము ఎప్పటినుంచో చెబుతున్న మాటలు నిజమయ్యాయని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ తీవ్రంగా విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జిషీట్‌ను ఢిల్లీ కోర్టు కొట్టేసిన నేపథ్యంలో గురువారం బీజేపీ కార్యాలయం వద్ద నిరసనకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రయత్నించాయి. గాంధీభవన్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించేందుకు చేసిన యత్నాన్ని పోలీసులు గాంధీభవన్ వద్ద అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్

2లో

## మీరు వెళ్లండి.. మేమూ వస్తాం..

# కలెక్టర్లకు సీఎం కర్తవ్యబోధ

ప్రజలు, ప్రభుత్వ ప్రాధమ్యాలు చెబుతూ..జిల్లా ప్రోగ్రెస్ రిపోర్టు చేతిలో పెట్టిన సీఎం



- 'సంతృప్తి' లేదని కలెక్టర్లకు స్పష్టీకరణ
- తొలి రోజు జిల్లా పాలనలోని తప్పుల స్కానింగ్
- 2వ రోజు పరిష్కారాలపై చంద్రబాబు ఫోకస్
- వాస్తవానికి దగ్గరగా సమావేశాల నిర్వహణ

అమరావతి "ప్రజల్లోకి వెళ్లండి. నేనూ మీతో వస్తాను. మంత్రులు కూడా వస్తారు. అందరం కలిసి పని చేద్దాం" అంటూ కలెక్టర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. విమర్శలను పట్టించుకోవాల్సిన పని లేదని, ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, వారి సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యం కావాలంటూ రెండు రోజుల కాన్ఫరెన్స్ సందర్భంగా కలెక్టర్లకు కర్తవ్యబోధ చేశారు. "ప్రజల సంతృప్తి స్థాయి 90-95 శాతం ఉండాలి. అప్పుడే మనం మెరుగైన పాలన అందించినట్టు. కానీ, ఆ స్థాయిలో ప్రజల్లో సంతృప్తి కనిపించడం లేదు. ఎక్కడో లోపం ఉంది" అంటూ వాస్తవ పరిస్థితిని కలెక్టర్లకు స్పష్టం చేశారు. కలెక్టర్ల పనితీరుపై ముందుగానే నివేదికలు తెప్పించుకున్న చంద్ర బాబు, జిల్లాల్లో ఎక్కడ లోపాలున్నాయి.. వాటి పరిష్కారానికి కలెక్టర్లు చర్యలు తీసుకుంటున్నారా..? లేదా..? అన్న సమాచారంతో వచ్చారు. ఏ ఏ జిల్లాల్లో ఎక్కడ లోపం జరుగుతున్నదన్న సమాచారంతోపాటు ప్రతి కలెక్టర్‌పై ఆయన స్పష్టమైన అవగాహన తెచ్చుకున్న తర్వాతనే సమావేశానికి పిలిచినట్టు స్పష్టంగా అర్థమైంది. ఏ కలెక్టర్ ఎక్కడ విఫలం అవుతున్నారనేది కూడా సీఎం స్వయంగా

మిగతా 2లో



## బీజేపీ కుట్రలకు నిరసనగా లక్ష మందితో సభ: జగ్గారెడ్డి

- ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కేంద్రంపై జగ్గారెడ్డి ఆగ్రహం
- గాంధీ, నెహ్రూల పేర్లు లేకుండా బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపణ
- రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని ధీమా
- అప్పుడు బీజేపీ నేతల పరిస్థితి ఏంటని ప్రశ్న

2లో



## బార్ కౌన్సిల్'లో మహిళలకు 30% కోటా

- ఎన్నికల్లో సీట్లు రిజర్వు చేయాలని 'సుప్రీం'తీర్పు
- తెలంగాణ, ఏపీలో అమలు చేయాల్సిందేనని స్పష్టీకరణ
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఆదేశాలు



## పంచాయతీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తిరుగులేని విజయం

కేసీఆర్‌ను సీఎం చేసే వరకు విశ్రమించొద్దు

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపునకు భువనగిరి నుంచే పునాది

యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో బీఆర్‌ఎస్‌కు పూర్వ వైభవం

నూతన సర్పంచ్‌ల అభినందన సభలో కేటీఆర్

యాదాద్రి: వచ్చే ప్రతి ఎన్నికల్లోనూ విజయం సాధించాలని, అధినేత కేసీఆర్‌ను సీఎం చేయడమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ శ్రేణులు పనిచేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని, భవిష్యత్‌లో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా పునాది వేసిందన్నారు.

## ఖర్చు చేయకపోతే మెడికల్ కాలేజీలను అలానే వదిలేయండి

# అధికారంలోకి వచ్చాక పూర్తిచేస్తా!

- చంద్రబాబూ.. మీకు చేతకాకపోతే అలా వదిలేయండి
- బాబు అసంబద్ధ నిర్ణయాలు భవిష్యత్తు తరాలకు శాపం
- భూమి.. మెడికల్ కాలేజీ.. ఆస్పత్రి.. అన్నీ ప్రభుత్వానివే.. ఉద్యోగులూ గవర్నమెంట్‌వారే
- జీతాలు ఇచ్చేదీ ప్రభుత్వమే.. ప్రయోజనం పొందేది మాత్రం ప్రైవేట్ వ్యక్తులు!
- ఇది స్కామ్ కాకపోతే మరేమిటి? ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? ఐ ఇది మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్!



వాయిస్ టుడే
జనగొంతుక - మననేస్తం
శుక్రవారం, డిసెంబరు 19, 2025

## భారత్ ఆర్థికంగా పురోగమిస్తోంది..

ప్రపంచంలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని మోడీ అన్నారు. ఒమన్ పర్యటనలో భాగంగా భారతీయ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మైత్రిపర్వ్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ప్రపంచం ఆర్థిక వ్యవస్థపై అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో.. పెద్ద ఆర్థిక వ్యవస్థలు కూడా కనీస వృద్ధిని సాధించేందుకు ఇబ్బంది పడ్డాయన్నారు. ఇలాంటి తరుణంలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందడం గొప్ప విషయం అన్నారు. ఇరుదేశాల మధ్య మైత్రి బంధం బలోపేతం అయిందన్నారు. అంతకముందు మస్కట్‌లో భారత్-ఒమన్ వ్యాపార సదస్సులో ప్రధాని మోడీ ప్రసంగించారు. "మన సంబంధం విశ్వాసం అనే పునాదిపై నిర్మించబడింది. స్నేహం అనే బలంపై ముందుకు సాగింది. కాలక్రమేణా అది మరింత బలపడింది. నేడు మన దౌత్య సంబంధాలు ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇది కేవలం 70 సంవత్సరాల వేడుక మాత్రమే కాదు. ఇది ఒక మైలురాయి. మన శతాబ్దాల వారసత్వాన్ని ఒక సుసంపన్నమైన భవిష్యత్తు వైపు తీసుకువెళ్లాలి." అని మోడీ ఆకాంక్షించారు. "సముద్రం రెండు చివర్ల చాలా దూరంలో ఉంటాయని.. అయితే అరేబియా సముద్రం మాండవి.. మస్కట్‌ల మధ్య ఒక బలమైన వారధిగా నిలిచింది. ఈ వారధి మన సంబంధాలను.. సంస్కృతిని, ఆర్థిక వ్యవవస్థను బలోపేతం చేసింది. ఈరోజు పూర్తి విశ్వాసంతో చెప్పగలం. సముద్రపు అలలు.. వాతావరణం మారినప్పటికీ.. భారతదేశం-ఒమన్ మధ్య స్నేహం ప్రతి అలతో పాటు మరింత బలపడుతోంది." అని అన్నారు. మూడు దేశాల పర్యటన కోసం ప్రధాని మోడీ సోమవారం జోర్డాన్ వెళ్లారు. అక్కడ అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం ఇథియోపియాకు వెళ్లారు. అక్కడ కూడా గౌరవ మర్యాదలు దక్కాయి. ప్రస్తుతం ఒమన్‌లో పర్యటిస్తున్నారు. మూడు దేశాల మధ్య బలమైన వాణిజ్య ఒప్పందాలు జరిగాయి. అమెరికా, చైనా తర్వాత మూడో అతిపెద్ద వాణిజ్య ఒప్పందం ఇదే కావడం విశేషం.బుధవారం ఒమన్ చేరుకోగానే ఉప ప్రధాని సయ్యిబ్ షిహాబ్ బిన్ తారిక్ అల్ సయిద్‌తో మోడీ సమావేశమై పలు ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై చర్చించారు. ఇరు దేశాల మధ్య ఉన్న మైత్రీ బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా సమాలోచనలు జరిపారు. భారత్-ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లవుతుండటాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఓ ఎగ్జిబిషన్‌ను మోడీ తిలకించారు.

## బార్ కౌన్సిల్'లో మహిళలకు 30% కోటా

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల మహిళా న్యాయ వాదులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పిస్తూ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణ, ఏపీ బార్ కౌన్సిళ్లలో మహిళలకు 30 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం గురువారం ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నోటిఫికేషన్‌లోనే ఈ రిజర్వేషన్ అంశాన్ని స్పష్టంగా పొందుపరచాలని కోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా బార్ కౌన్సిళ్లలో మహిళలకు 1/3 వంతు ప్రాతినిధ్యం కోరుతూ న్యాయవాది యోగమయ, మరికొందరు దాఖలు చేసిన పిటిషన్లపై ఈ నెల 8న కోర్టు తీర్పునిచ్చింది. ఎన్నికల ప్రక్రియ మొదలుకాని చోట 30 శాతం సీట్లు మహిళలకు కేటాయించాలని సూచించింది. ఏపీ, తెలంగాణలో ఎన్నికల ప్రక్రియ మొదలైందని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తెలుగు రాష్ట్రాల్లో ఇంకా నోటిఫికేషన్ విడుదల కాలేదని, కాబట్టి ఇక్కడ కూడా మహిళా రిజర్వేషన్లు వర్తింపజేయాలని కోరుతూ సునీత, సుభాషిణి గుడిమల్ల సహా మరికొందరు మళ్లీ సుప్రీంను ఆశ్రయించారు. వారి పిటిషన్లను సీజేఐ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించి, పిటిషనర్ల వాదనతో ఏకీభవించింది. విచారణ సందర్భంగా తెలంగాణలో నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందని సీజేఐ ప్రశ్నించగా.. శుక్రవారమే వస్తుందని న్యాయవాదులు బదులిచ్చారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్.. 'తెలంగాణ ఒక ప్రగతిశీల రాష్ట్రం. అక్కడ మహిళా రిజర్వేషన్ల అమలులో ఎటువంటి ఇబ్బంది ఉండకూడదు'అని వ్యాఖ్యానించారు. తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు 30 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదేశించారు.

## "జి రామ్ జి" వివాదం.. బెంగాల్ స్కీమ్‌కు మహాత్మా గాంధీ పేరు..

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం కొత్తగా "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అజీవక మిషన్ గ్రామీణ్ చట్టం, 2025ను తీసుకురావడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మహాత్మా గాంధీ పేరును ఉద్దేశపూర్వకంగా బీజేపీ తొలగిస్తోందని, గాంధీ అంటే బీజేపీకి పడదని ఆరోపిస్తున్నాయి. ఈ పేరు మార్పు వివాదం కొనసాగున్న వేళ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఒక పథకానికి మహాత్మా గాంధీ పేరును పెడుతున్నట్లు ప్రకటించారు. కర్మశ్రీ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టడానికి రాష్ట్ర క్యాబినెట్‌లో ఒక బిల్లును తీసుకువస్తుందని అన్నారు. గురువారం కోల్‌కతాలో జరిగిన ఒక కార్యక్రమంలో మమత మాట్లాడుతూ.. "గాంధీజీ పేరు తొలగించడం నాకు తీవ్ర సిగ్గుచేటు. %వీ+బీ=జు+రూ% నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించే బిల్లును ప్రవేశపెట్టారు. మనం ఇప్పుడు జాతిపితను కూడా మర్చిపోతున్నామా?. అందుకే మేము మా కర్మశ్రీ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టాలని నిర్ణయించుకున్నాము. మేము గౌరవం తప్ప మరేమీ కోరుకోవడం లేదు. మహాత్మా గాంధీని ఎలా గౌరవించాలో కొందరికి తెలియకపోతే, నిజమైన గౌరవం అంటే ఏమిటో మేము చూపిస్తాము." అని అన్నారు.

### బీజేపీ కుట్రలకు నిరసనగా లక్ష మందితో సభ: జగ్గారెడ్డి

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని చూస్తోందంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా కేవలం గాంధీ, నెహ్రూలను లక్ష్యంగా చేసుకుని రాజకీయాలు చేస్తున్నారని, వారి పేర్లను చరిత్ర నుంచి చెరిపేయాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈరోజు గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీజేపీ వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీ, అమిత్ షాలు పుట్టకముందే, 1930లోనే గాంధీజీ 'రఘుపతి రాఘవ రాజారాం' అంటూ సత్యాగ్రహం చేశారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. ప్రజలను ఏకం చేయడానికి గాంధీ రాముడి పేరు వాడితే, బీజేపీ మాత్రం అదే పేరుతో ప్రజలను విభజిస్తోందని విమర్శించారు. "గాంధీ, నెహ్రూ మీలా క్రిమినల్స్ కాదు. దేశ స్వాతంత్ర్యం కోసం నెహ్రూ 12 ఏళ్లు జైలు జీవితం గడిపారు. అలాంటి వారిపై ఇప్పుడు బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలకు నిరసనగా త్వరలో సంగారెడ్డిలో లక్ష మందితో భారీ నిరసన సభ నిర్వహిస్తామని జగ్గారెడ్డి ప్రకటించారు. మోదీ పాలనలో పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై చర్చ జరగడం లేదని, రైతులు, యువతను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.

### ఖర్చు చేయకపోతే మెడికల్ కాలేజీలను అలానే వదిలేయండి..

# అధికారంలోకి వచ్చాక పూర్తిచేస్తా!

అమరావతి: "చంద్రబాబూ..! ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలను పూర్తి చేయడం మీకు చేతకాకపోతే.. అలా వదిలేయండి. మేం వచ్చాక వాటిని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. అంతేకానీ వాటిని పూర్తి చేస్తే ఎక్కడ మాకు మంచి పేరు (క్రెడిట్) వస్తుందోననే ఆలోచనతో ప్రైవేటీకరణ చేయడం మంచి పద్ధతి కాదు.." అని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. చంద్రబాబు సర్కారు అసంబద్ధ నిర్ణయం భవిష్యత్తు తరాలకు పెను శాపంగా మారుతుందని హెచ్చరించారు. భూమి.. మెడికల్ కాలేజీ.. ఆస్పత్రి.. అన్నీ ప్రభుత్వానివే.. ఉద్యోగులూ గవర్నమెంట్‌వారే.. చివరకు జీతాలు ఇచ్చేదీ ప్రభుత్వమే..! ప్రయోజనం పొందేది మాత్రం ప్రైవేట్ వ్యక్తులు..! ఇది స్కామ్ కాకపోతే మరేమిటి? ప్రపంచంలో ఇలా ఎక్కడైనా ఉందా..? ఇది మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్..! అని మండిపడ్డారు. కొత్త వైద్య కాలేజీలు, ఆస్పత్రులను కట్టబెట్టడమే కాకుండా ఒక్క జీతాల రూపంలోనే రూ.1,200 కోట్ల ప్రజాధనాన్ని ప్రైవేట్ వ్యక్తులకు చంద్రబాబు దోచి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రూ.5 వేల కోట్లతో ప్రభుత్వమే ఆ మెడికల్ కాలేజీలను పూర్తి చేసే వీలున్నా స్కామ్‌ల కోసం ప్రైవేట్‌పరం చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో%-%ఆర్డినేటర్లతో కూడిన 40 మంది నేతల బృందంతో గురువారం లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం, కోటి సంతకాల సేకరణను వివరించారు. మెడికల్ కాలేజీల విషయంలో ఈ ప్రభుత్వం ఎలాగైనా తన నిర్ణయం మార్చుకునేలా చూడాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అన్ని వివరాలతో ఒక వినతిపత్రం సమర్పించారు. గవర్నర్‌తో సమావేశం ముగిసిన తర్వాత లోక్‌భవన్ వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు సర్కారు చేస్తున్న అన్యాయాలు, మోసాలు, స్కామ్‌లను గవర్నర్ దృష్టికి తేవడంతోపాటు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ఆయనకు అర్థమయ్యేలా వివరించామని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై గవర్నర్ చాలా బాధపడ్డారని.. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను కూడా ఆయనకు తెలియజేశాం. ఈరోజు ఒక చరిత్రాత్మక ఘట్టం. ఏకంగా 1,04,11,136 సంతకాలు సేకరించాం. దేశ చరిత్రలో కూడా ఇలాంటి ఉద్యమం జరిగి ఉండదేమో. గత అక్టోబరు 7న ప్రజా ఉద్యమ కార్యాచరణను ప్రకటించాం. అక్టోబరు 10 నుంచి ఈనెల 10 వరకు ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి వార్డులో రచ్చబండ కార్యక్రమాల ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారిని ఉద్యమంలోకి తీసుకువచ్చాం. వాళ్ల సంతకాలు తీసుకున్నాం. నవంబర్ 12న ఒకసారి, మళ్లీ ఈనెల 10న మరోసారి అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాం. 10న ర్యాలీల తర్వాత కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాలకు తరలించాం. అక్కడ డిసెంబరు 15న ర్యాలీలు నిర్వహించి వాటిని ప్రజలకు చూపాం. ఆ తర్వాత వాటన్నింటినీ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించి, ఈరోజు (గురువారం) గవర్నర్ గారికి చూపించాం. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజల నిరసన, వారి మనోభావాలను గవర్నర్‌కు వివరించాం. ఈ రోజు మీ అందరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తున్నా. మనం తీసుకునే నిర్ణయాలతో భవిష్యత్ తరాలపై ఎలాంటి ప్రభావం పడుతుందన్నది ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్స్ ఎందుకు నడుపుతుంది? దేశంలో అన్ని చోట్లా స్కూళ్లు, ఆస్పత్రులు, ఆర్టీసీ బస్సులను ప్రభుత్వమే ఎందుకు నడుపుతుందో ఆలోచించారా? రాష్ట్ర ప్రభుత్వం కనుక వీటిని నడపకపోతే.. పేద, మధ్య తరగతి వారు ప్రైవేటు దోపిడీకి గురై, వారు భరించలేని స్థాయికి వెళ్లిపోతాయి. ఆశ్రయించలేక నష్టపోతారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని ఒక బాధ్యతగా భావించి నిర్వహిస్తాయి. అన్నీ ప్రైవేటీకరిస్తూ పోతే దోపిడీకి చెక్ పడదు. ప్రజలు సేవలు పొందాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సి వస్తుంది. కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఇన్‌పేషంట్‌గా చేరాలంటే కనీసం రూ.5 వేలు చార్జ్ చేస్తారు.

## మీరు వెళ్లండి.. మేమూ వస్తాం.. కలెక్టర్లకు సీఎం కర్తవ్యబోధ

(మొదటి పేజీ తరువాయి)

వారికి వివరించారు. తొలిరోజు కలెక్టర్ల తప్పులు ఎత్తు చూపిన సీఎం, రెండో రోజు ఆ తప్పులను ఎలా సరిదిద్దుకోవాలనేది మార్గనిర్దేశనం చేశారు. ఒకనొక సందర్భంలో 'సర్కారు సాము చేయవద్దు' అంటూ పెద్ద మాటనే సీఎం ఉపయోగించారు. "అందరం ప్రజల కోసమే పని చేస్తున్నాం. ప్రజలు మెచ్చుకునేలా పాలన అందించడమే మన లక్ష్యం. దాని కోసం మీరు ఏదైనా చేయండి. వినూత్నంగా ఆలోచించండి." అంటూ కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గతంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో... ప్రజల్లో సంతృప్తి స్థాయి అంత ఉంది..! ఇంత ఉంది..! అంటూ సీఎంయే ఏకరువు పెట్టేవారు. ఈసారి ఆయన వాస్తవానికి దగ్గరగా వచ్చారు. ప్రజల మెప్పు పొందడమే తనకు కొలమానమని, ఆ స్థాయిలో జిల్లాల్లో పాజిటివ్ రేటు లేదని స్పష్టం చేశారు. దీంతో వాస్తవ పరిస్థితులను సీఎం అంచనా వేసినట్లు అందరికీ అర్థం అయింది. నేల విడిచి సాము చేయడం సరికాదని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను కలెక్టర్లు చేరుకోవాలని, లేదంటే ఉపేక్షించేది లేదని గట్టిగానే హెచ్చరించారు. ఒకవైపు హెచ్చరిస్తూనే... 'మీ వెనుక నేను ఉన్నాను.. వినూత్న ఆలోచనలు చేసే కలెక్టర్లకు అన్ని రకాల సహకారం అందిస్తామం'టూ భరోసా ఇచ్చారు. కలెక్టర్లు రెండు రకాలుగా సంతృప్తి స్థాయి పెంచవచ్చని, ప్రతి దానికీ డబ్బులే అవసరం లేదని, వినూత్న ఆలోచనతో కూడా దానిని పెంచవచ్చునని సూచించారు. సరికొత్త విధానానికి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. 2014-19లో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని ప్రవేశపెట్టిన ఆయన, ఇప్పుడు "ఈజ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వం చేసే ప్రతి పని, ప్రతి పథకం ప్రజలకు సులువుగా, వేగంగా చేరేలా చేయడమే దీని లక్ష్యం. ఇంత సులువుగా, వేగంగా ప్రభుత్వ అభివృద్ధి ప్రజలకు ఎలా చేరుస్తున్నారన్న దానిపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరగాలన్నారు. కలెక్టర్లు, ఎస్పీలు అడిగినవి నిధులతో సంబంధం ఉన్నవా.. లేనివా... అన్నదానితో సంబంధం లేకుండా సీఎం అక్కడికక్కడే నిర్ణయం తీసుకున్నారు. బుధవారం సమావేశంలో ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... జిల్లాల్లో ఉపయోగంలో లేని ఖాతాల్లో రూ.160 కోట్ల వరకూ నిధులున్నాయని, కలెక్టర్లు వెంటనే వాటిని యాక్టివ్ చేస్తే బాగుంటుందన్నారు. సీఎం వెంటనే స్పందిస్తూ, ఆ ఖాతాలను యాక్టివ్ చేసి, నిధులను కలెక్టర్లకు ఇచ్చేయాలని ఆదేశించారు. గురువారం ఎస్పీలు కొన్ని సమస్యలు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. సీసీ కెమెరాలు, డ్రోన్లు, ఇతర అవసరాల కోసం నిధులు ఇవ్వాలని కోరగా, సీఎం వెంటనే ప్రతి జిల్లా ఎస్పీకీ రూ.కోటి చొప్పున ప్రకటించేశారు. ఆ నిధులు ఎస్పీలకు ఇచ్చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి నిర్ణయాన్నీ సమావేశంలోనే తీసుకుని, అక్కడే ఆదేశాలు జారీ చేయడం కనిపించింది. మరోవైపు సమయ పాలన పాటిస్తూ షెడ్యూల్ ప్రకారమే రెండు రోజుల సమావేశాలను నడిపించారు. అమరావతి, డిసెంబరు 18(ఆంధ్రజ్యోతి): గ్రీన్ హైడ్రోజన్ దిశగా రాష్ట్రం శరవేగంగా అడుగులు వేస్తోందని, తద్వారా డీజిల్, పెట్రోలు వంటి శిలాజ ఇంధనాలపై చేసే వ్యయం తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. ఆయన 'కాస్ట్ ఆప్టిమైజేషన్ ఫ్యూయల్ అండ్ ఎనర్జీ'పై ప్రెజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో నెలకొల్పుతున్న సౌర, పవన, పంప్డ్ హైడ్రోజన్ ప్రాజెక్టులు, ఇంధన పొదుపు చర్యలతో వచ్చే మూడేళ్లలో విద్యుత్ కొనుగోలు ఖర్చులో సుమారు రూ.2,368 కోట్ల పొదుపు సాధించనున్నట్లు సీఎస్ తెలిపారు. విద్యుత్ కొనుగోలు ఖర్చు 2026 ఆర్థిక సంత్సరానికి యూనిట్‌కు రూ.4.80కు, 2029 నాటికి రూ.3.99కు తగ్గుతుందన్నారు. పీఎం కుసుమ్ కోసం భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వ్యవసాయం, పూర్తి పేదరిక నిర్మూలన, ఉద్యోగ కల్పనకు సీఎం అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రాష్ట్ర జీడీపీని, జీఎస్‌డీపీ వృద్ధిని వేగంగా పెంచే రంగాలైన ఉద్యాన పంటలు, మత్స్య ఉత్పత్తులపై దృష్టి పెట్టాలన్నారు. రబీ...ఖరీఫ...రబీ...ఇలా ఒక ప్రణాళిక ప్రకారం వెళ్లి, ముందుగానే వ్యవసాయ రంగంపై కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని నిర్దేశించారు. పంటలకు నీటి సమస్య రాకుండా చెరువులు, కాలువలను నీటితో నింపాలని, భూగర్భ జల స్థాయి పెంచాలని సూచించారు. మరోవైపు పేదరిక నిర్మూలన తమ లక్ష్యమని, ప్రజలు జీవన ప్రమాణాలు పెంచేందుకు కలెక్టర్లు ఆలోచనలు చేయాలన్నారు. యువతలో నైపుణ్యం పెంచి, చేయూత ఇస్తే ఈలక్ష్యం నెరవేరుతుందని సూచించారు.

## ఏనాటికైనా సత్యమే గెలుస్తుంది

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతూ, ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని, నేషనల్ హెరాల్డ్ కేసులో కూడా అదే జరిగిందన్నారు. న్యాయం గెలవడానికి సమయం పట్టవచ్చు కానీ చివరికి గెలిచేది న్యాయమేనని వ్యాఖ్యానించారు. గాంధీ కుటుంబంపై కావాలనే అక్రమ కేసులు పెట్టి రాజకీయంగా వేధించే ప్రయత్నం జరుగుతోందని ఆమె ఆరోపించారు.

### బీజేపీ రాజకీయ వేధింపులు: మహేశ్‌గౌడ్

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలపై బీజేపీ ఉద్దేశ్యపూర్వకంగానే అక్రమ కేసులు బనాయిస్తోందని ఆరోపించారు. ఢిల్లీ కోర్టులో ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌ను కొట్టివేయడం ద్వారా నేషనల్ హెరాల్డ్ కేసులో సత్యమేంటో దేశానికి తెలిసిందని అన్నారు. స్వాతంత్ర్యకాలం నుంచే ఉన్న నేషనల్ హెరాల్డ్ పత్రిక దేశానికి సేవ చేసిన పత్రిక అని, అలాంటి పత్రికను, దేశం కోసం ఆస్తులను త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకత్వాన్ని భయపెట్టాలన్న ఉద్దేశంతోనే ఈ కేసులు పెట్టారని, కానీ ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని స్పష్టం చేశారు. కాగా గాంధీభవన్ నుంచి బీజేపీ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించాలని చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి కొంత ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ హడావుడిలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ సంధ్యారెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. గమనించిన మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్ వెంటనే స్పందించి ప్రాథమిక చికిత్స అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బీజేపీ కార్యాలయాల వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన ర్యాలీలు నిర్వహించేందుకు ప్రయత్నించాయి.

## పంచాయతీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తిరుగులేని విజయం

(మొదటి పేజీ తరువాయి)

గురువారం భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యుల అభినందన సభలో పాల్గొన్న కేటీఆర్.. వారిని సన్మానించిన అనంతరం మాట్లాడారు. ఎద్దలు చెప్పినట్టు ఎక్కడైతే పోగొట్టుకున్నామో.. అక్కడే వెతుక్కోవాలన్న నానుడిని నిజం చేస్తూ ఈరోజు సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఆ ఉత్సాహాన్ని ఇస్తున్నాయన్నారు. రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో ఓడినా.. నేడు భువనగిరి జిల్లా వ్యాప్తంగా 161 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నామని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సాధించిన విజయాలు.. పార్టీకి వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందన్నారు. దకాంగ్రెస్ పార్టీ వికృత రాజకీయాలకు పాల్పడుతోందని కేటీఆర్ మండిపడ్డారు. నూతనకల్ మండలంలో మల్లయ్య యాదవ్‌ను కిరాతకంగా చంపడం, నల్లగొండలో అభ్యర్థిపై దాడిచేసి అమానవీయంగా మూత్రం తాగించడం వంటి ఘటనలు కాంగ్రెస్ నాయకుల వికృత మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. అధికార దుర్వినియోగంతో రీకౌంటింగ్ పేరిట మన గెలుపును దొంగిలించిన 150 గ్రామాల్లో కోర్టుల ద్వారా న్యాయపోరాటం చేస్తామన్నారు. మీరు ధైర్యంగా ఉండండి, పార్టీ మీకు అండగా ఉంటుందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి మూడు ఫీట్లు ఉన్నా.. ముప్పై ఫీట్ల డైలాగులు కొడతారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌కు ఓట్లు వేసి మోసపోయామని క్షేత్రస్థాయిలో ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. తినే పళ్లెంలో మన్ను పోసుకున్నామని, పాలిచ్చే బర్రెను వదిలి తన్నే దున్నపోతును తెచ్చుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్యానించారు. తులం బంగారం ఇస్తామని, పింఛన్లు పెంచుతామని లంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని సిగ్గులేని రాజకీయం చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. పోచారం, కడియం వంటివారు 70 ఏళ్ల వయసులో సంపాదించుకున్న గౌరవాన్ని రేవంత్‌రెడ్డి సంకలో చేరి నాశనం చేసుకున్నారని చెప్పారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

## టిపిసిసి ఉపాధ్యక్షులు నవాబ్ ముజాహిద్ అలంఖాన్



హైదరాబాద్ డిసెంబర్ 18: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుంది అని టిపిసిసి ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ నవాబ్ ముజాహిద్ అలంఖాన్ అన్నారు. గురువారం బర్కత్ పుర లోని పార్టీ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. 2005 సంవత్సరంలో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. 2009లో దీని పేరు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టంగా మార్చడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి ఇప్పటి వరకు అదే పేరుతో కొనసాగడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టం తీసుకవస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మహాత్మా గాంధీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని పేదలకు జీవనోపాధి భద్రత కల్పించి వలసలను తగ్గించడం జరిగిందని తెలిపారు.

ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు సంవత్సరంలో 100 రోజులు పని కల్పిస్తున్నారు. దీనివల్ల ఎంతో మంది ప్రజలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఆర్థికంగా కూడా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఈ పథకం ఉపయోగపడిందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోట్ల మంది ప్రజల ఉపాధి హామీ కార్డులు పొంది ఉన్నారని, గత 20 ఏళ్లుగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్ల కోట్లాదిమంది పల్లె ప్రజలు ఉపాధి పొందారని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం నిర్ణయం తీసుకుందని ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి వికసిత్ భారత్ బి గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివిక మిషన్ గా పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తీసివేయటం ద్వారా గాంధీజీ ఆలోచనలు విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి కండ్లకు కట్టినట్టు కనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని నవాబ్ ముజాహిద్ అలంఖాన్ డిమాండ్ చేశారు.



## రంగారెడ్డి బండ-బృందావన్ కాలనీలో సమస్యలకు పరిష్కారం దిశగా అడుగు

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని రంగారెడ్డి బండ, వుడ్స్ ఎంక్లేవ్ సమీపంలోని బృందావన్ కాలనీ లో రోడ్డు మరియు డ్రైనేజీ సమస్యలపై ప్రజలు వినతి చేయగా, స్పందించిన కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి కార్పొరేటర్ నిధుల నుంచి 20 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా బస్తీ మరియు కాలనీలో స్వయంగా పర్యటించి, రోడ్డు%-%డ్రైనేజీ పనులను వేగంగా పూర్తిచేయాలని జిహెచ్ఎంసి మరియు వాటర్ వర్క్స్ అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమం లో జి.నరేందర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,సంపత్,రాజేందర్,రాజశేఖర్ రెడ్డి,లక్ష్మయ్య,శ్రీనివాస్ రావు,ప్రశాంత్,రంజిత్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,ప్రణయ్,శ్రీనివాస్,యూసఫ్,ముంతాజ్, సుక్కమ్మ,సురేందర్ రావు,లక్ష్మణ్ రావు,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18(వాయిస్ టుడే): నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బిజెపి ప్రభుత్వం సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ పై మోపిన అపనిందనలకు వ్యతిరేకంగా టీపీసీసీ అధ్యక్షులు, ఏఐసీసీ ఇంచార్జ్ ల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, శ్రేణులతో కలిసి పాల్గొనడం జరిగింది.

## అమ్మవారి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు : అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరం బండ గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, సీనియర్ నాయకులు మరియు మాజీ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి, బండి శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చైతన్య పాఠశాలలో.. ఉత్సాహంగా హ్యాపీక్లబ్ కార్యక్రమం



జూబ్లీహిల్స్, 18 డిసెంబర్ (వాయిస్ టుడే) అమీర్‌పేట్ 1 బ్రాంచ్ శ్రీచైతన్య పాఠశాలలో హ్యాపీ క్లబ్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ప్రస్తుతం యాంత్రికమైపోయిన జీవనశైలిలో విద్యార్థులతో తల్లిదండ్రులు డంతో వారి మధ్య అనుబంధం పెరిగేలా వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు శ్రీచైతన్య పాఠ శాల ప్రిన్సిపల్ ప్రశాంతి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజే శారు. శ్రీచైతన్య విద్యా సంస్థల ఏజీఎం శివరామకృష్ణ, రీజనల్ ఇన్చార్జి హరికృష్ణ, డీన్ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గడిపే సమయం తగ్గుతుండ ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు



## ఎన్ఆర్ఐ కాలనీ అభివృద్ధిపై సీనియర్ సిటిజన్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కొలన్ హన్మంత్ రెడ్డి వినతి పత్రం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్ ఎన్ఆర్ఐ కాలనీలో నివసిస్తున్న సుమారు 100 మంది సీనియర్ సిటిజన్స్ సభ్యులతో కూడిన సీనియర్ సిటిజన్స్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు, కాలనీలోని 200, 300 ఓపెన్ జిమ్, క్రికెట్ గ్రౌండ్, పిల్లల ఆట సామగ్రి అభివృద్ధి చేయవలసిందిగా కోరుతూ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి సమస్యను సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలేటి శ్రీనివాస్ రావు, సీనియర్ సిటిజన్స్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు హెచ్. జగన్ మోహన్ రావు, జనరల్ సెక్రటరీ కాసర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు శేషు బాబు, కోశాధికారి ఎం. రామారావు, సభ్యులు బాలచంద్రుడు, ఎ. మాధవరావు, జి. దుర్గా ప్రసాద్ రెడ్డి, టి. సత్యనారాయణ, ఆర్. కోటేశ్వరరావు, ఎన్. నాగేశ్వరరావు, పి. ప్రసాద్, జె. రామ్ మోహన్ రావు, ఎం. పున్నా రావు, జి. శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ) :- తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా అన్నారు. జిల్లా కేంద్రం లోని ఎస్ వి హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, జర్నలిస్టుల చిరు సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రిడేషన్ కార్డులు కల్పించాలని,50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం డి. ఫసిఓద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు కదిర్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకింగ్ వ్యవస్థలో సహకార పట్టణ బ్యాంకుల పాత్ర కీలకం

హైదరాబాద్, డిసెంబర్ 18 : భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థలో సహకార పట్టణ బ్యాంకులు కీలకమైన పాత్ర వహిస్తున్నాయని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు అన్నారు. మహేష్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌కు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గాన్ని ఆయన సత్కరించారు. కార్యక్రమంలో మహేష్ బ్యాంక్ మాజీ చైర్మన్ రమేష్ బంగ్, గోవింద్ రాఠీ, వై. కృష్ణ, శివలాల్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతినిత్యం ప్రజా సేవలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18(వాయిస్ టుడే)బీ 132 – జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.




## ఉచిత వైద్యంతో పాటు ప్రజల సమస్యలు నెరవేర్చడమే నా లక్ష్యం: బి కే ఆర్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ 120 చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు ఉంటున్నటువంటి కాలనీలలో ఈ ఉచిత వైద్య సేవలు మరింత వేగవంతం చేయడం జరుగుతుంది వైద్యంతో పాటు కాలనీలలో నెలకొన్నటువంటి సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు వైద్యంతో పాటు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు నెరవేర్చడమే తన లక్ష్యమని తెలియజేశారు. మమత హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ సైద్ భాయ్ మొహమ్మద్ కాసిం మోసిన్ మహిళా కాంగ్రెస్ నాయకులు ఫాతిమా రచ్చ నాయక్ శ్రీశైలం యాదవ్ మరియు కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం 19 డిసెంబరు 2025



## శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవ పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి ప్రిథ్వీరాజ్

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీ రామేశ్వరం బండ గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ జాతర మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, MDR ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి ప్రిథ్వీరాజ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి కృపతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ జాతర ప్రజల మధ్య ఐక్యతను, భక్తిని, సాంస్కృతిక విలువలను మరింత బలపరుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి, శంకర్, రాచమల్ల కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన నాయుడు జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి: డిసెంబర్ 18(వాయిస్ టుడే): ఆంధ్రప్రదేశ్ టీడీపీ పార్టీ కింజరాపు రామ్మోహన నాయుడు కేంద్ర భారత పౌర విమానయాన మంత్రిత్వశాఖ జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ హనుమాన్ చౌక్ లో టీడీపీ పార్టీ నాయకులు వాసు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మూసాపేట్ కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్, టీడీపీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఉప్పు రామకృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బాలు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## డి.సి.సి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ధర్నా

- నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా సోనియా, రాహుల్ లను వేధిస్తున్నందుకు నిరసన
- సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ. కేసులను కోర్టు తప్పు పట్టడంపై నిరసన

కూకట్ పల్లి, డిసెంబర్ 18(వాయిస్ టుడే) గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోతే రోహిత్ తో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మరియు ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తో పాటు పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు. ఐ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చౌళ్ళపెల్లిని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్తాం..

**గ్రామ నూతన సర్పంచ్ మోరే రాజేశ్వరరావు**

**గ్రామ నూతన ఉపసర్పంచ్ పూజారి కుమారస్వామి**



హనుమకొండ,డిసెంబర్ 18: నాపై నమ్మకం ఉంచి, తనను గెలిపించిన చౌళ్ళపెల్లి బిఆర్ఎస్, బిజెపి పార్టీ పెద్దలకు, నాయకులకు, గ్రామస్తులకు చౌళ్ళపెల్లి నూతన గ్రామ సర్పంచ్ మోరే రాజేశ్వరరావు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 17న మూడవ విడత ఎన్నికల్లో భాగంగా.., జరిగిన సర్పంచ్ ఎన్నికలలో.. బిఆర్ఎస్ అలవెన్స్ చౌళ్ళపెల్లి సర్పంచ్ అభ్యర్థి మోరే రాజేశ్వరరావు సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పూజారి కుమారస్వామి ఉప సర్పంచ్ గా ఎన్నికయ్యారు. సర్పంచ్ గా విజయం సాధించిన మోరే రాజేశ్వరరావును గ్రామస్తులు, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నేతలు, నాయకులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ సర్పంచ్ రాజేశ్వరరావు మాట్లాడుతూ.. చౌళ్ళపెల్లి గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరిచి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, ఈ సందర్భంగా ఈ సర్పంచ్ పదవి కాలంలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని, గ్రామంలో మౌలిక వసతులు మెరుగుపరిచి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తానని సర్పంచ్ రాజేశ్వరరావు అన్నారు. అదే విధంగా తనను ఉపసర్పంచ్ గా ఎన్నుకున్న వార్డు మెంబర్లకు ఉప సర్పంచ్ పూజారి కుమారస్వామి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ మెంబర్ కుక్కముడి కిరణ్ కుమార్, మిగతా వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్, బిజెపి నాయకులు, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు, యువ నాయకులు, గ్రామ కమిటీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతపై జాతీయ సెమినార్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేసిన డీఆర్ డీవో పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ జి.రామగురు**



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): భారత వైమానిక దళం సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలో పురోగతి అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ గురువారం విజయవంతంగా ప్రారంభమైంది. ఐఐటీ హైదరాబాదులోని డీఆర్ డీవో–ఇండస్ట్రీ–అకాడెమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డీఐఏ సీవోఈ) డైరెక్టర్ డాక్టర్ జి. రామగురు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్ డీవో)లో తన 35 ఏళ్ల అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, నిర్మాణాత్మక నిధులు, సహకారం ద్వారా దేశవ్యాప్తంగా రక్షణ ఆధారిత పరిశోధన, ఆవిష్కరణలకు మద్దతు ఇవ్వడంలో విద్యాసంస్థల కీలక పాత్రను డాక్టర్ రామగురు ప్రముఖంగా ప్రస్తావించారు.

అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలలో పురోగతి జాతీయ భద్రత, వ్యూహాత్మక స్వావలంబనకు కీలకమైన స్తంభాలు అని డాక్టర్ రామగురు స్పష్టీకరించారు. స్వదేశీ ఉపగ్రహాలను ప్రయోగించడం నుంచి అధునాతన క్షిపణి, నిఘా వ్యవస్థలను అభివృద్ధి చేయడం వరకు భారతదేశం యొక్క ప్రయాణంతో సహా, సాంప్రదాయ భూమి, వాయు, నావికా కార్యకలాపాలతో పాటు సైబర్ భద్రత, అంతరిక్ష యుద్ధంతో సహా ఆధునిక యుద్ధ రంగాల గురించి ఆయన వివరించారు.

అగ్ని క్షిపణి కార్యక్రమంలో సభ్యుడు డాక్టర్ రామగురు, భారతదేశం యొక్క నిరోధక సామర్థ్యాలు, కౌంటర్–డ్రోన్ వ్యవస్థలు, క్షిపణి రక్షణ చొరవలు, యూఏవీ అభివృద్ధి, స్వదేశీ రక్షణ కార్యకలాపాలతో సహా ఇటీవలి సాంకేతిక విజయాల గురించి మాట్లాడారు. డీఆర్ డీవో–అభివృద్ధి చేసిన సాంకేతికతల విజయాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ఆత్మనిర్భర్ భారత్ కు అనుగుణంగా వాటిని అనుసంధానించారు. భారతదేశ రక్షణ, అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో స్కైరూట్ వంటి ప్రైవేటు స్పేస్ స్టార్టప్ ల పెరుగుతున్న సహకారాన్ని గుర్తించారు. సంకలిత తయారీ, అధునాతన పదార్థాలు, అల్ట్రా–హై–ఆల్టిట్యూడ్ ఆయుధాలు, హైపర్ సోనిక్ వ్యవస్థలు, తీవ్ర పరిస్థితులను తట్టుకోగల అధిక ఉష్ణోగ్రత పదార్థాల వంటి భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రంగాలపై దృష్టి సారించే ఐఐటీ హైదరాబాదు యొక్క తొమ్మిది సాంకేతిక ప్రోత్సాహకాలను డాక్టర్ రామగురు వివరించారు.

విద్యా సంస్థల పాత్రను నొక్కి చెబుతూ, యూఏవీలు, డ్రోన్లు, క్షిపణి వ్యవస్థలలో ఆవిష్కరణ విద్యా ప్రాంగణాలలో పెంపొందించే ఉత్సుకత, సృజనాత్మకతతో ప్రారంభమవుతుందని డాక్టర్ రామగురు వ్యాఖ్యానించారు. ధైర్యం, ఊహ, క్రమశిక్షణ, శ్రేష్ఠతకు నిబద్ధత పెంపొందించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. తన గురువు శ్రీ రవిశంకర్ ను ఉటంకిస్తూ, యువ ఇంజనీర్లు ఊహను క్రమశిక్షణ, స్వేచ్ఛతో సమతుల్యం చేసుకోవాలన్నారు.

సరైన సమయంలో, ఎంతో ఉపయుక్తమైన చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్న గీతంను ఆయన అభినందించారు. విద్య, ఆవిష్కరణలపై దృష్టి పెట్టి, దేశ పురోగతికి అర్థవంతంగా దోహదపడేలా విద్యార్థులను ప్రేరేపించారు.

స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదాల, చర్చాగోష్ఠి కన్వీనర్ ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్, సమన్వయకర్త డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ గాంధీ, కెప్టెన్ అంబరీష్, భారత వైమానిక దళానికి చెందిన వింగ్ కమాండర్ మనోహరన్, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ శేషగిరిరావుతో సహా పలువురు విశిష్ట వక్తలు ఈ రెండు రోజుల సెమినార్ లో ఉపన్యసించనున్నారు.



## జీపీఎల్ గబ్బర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించిన జనసేన నాయకులు ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, డిసెంబర్ 18(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్ లోధా అపార్ట్మెంట్ ప్రక్కన ఉన్న జీహెచ్ఎంసీ గ్రౌండ్‌లో గబ్బర్ స్పోర్ట్స్ శేషుబాబు, తుంగల నాయుడు, విష్ణు తేజ,శంకర్, శ్రీకాంత్ మరియు విన్నకోట ఆహ్వానం మేరకు, జీపీఎల్ గబ్బర్ ప్రీమియర్ లీగ్ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ మరియు జేఎన్‌టియు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మౌనికారెడ్డి మరియు నందకుమార్ పాల్గొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ను ప్రేమ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు వారికి పూల గుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహించే ఇలాంటి టోర్నమెంట్లు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చే మార్గమని అన్నారు. అలాగే కాలనీ స్థాయిలో నిర్వహించే ఇటువంటి జీపీఎస్ క్రీడా కార్యక్రమాలు, మరికొన్ని సంస్థలు వివిధ క్రీడలను నిర్వహిస్తూ సమాజంలో స్నేహభావం, సామాజిక బాధ్యతను పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, బండిరెడ్డి గోపి , పి. గోపి, క్రీడాభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఈడీ దుర్వినియోగం - రాహుల్, సోనియా గాంధీలపై తప్పుడు కేసుల దురుద్దేశం

**తెలంగాణ కాంగ్రెస్ సేవాదళ నిరసన**



హైదరాబాద్, గాంధీభవన్: కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీలపై ఈడీ ద్వారా తప్పుడు కేసులు నమోదు చేస్తూ రాజకీయ ప్రతీకార ధోరణి ప్రదర్శిస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని ఖండిస్తూ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని గాంధీభవన్‌లో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సేవాదళ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను పక్కనబెట్టి ఈడీ, సీబీఐ వంటి సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆయుధాలుగా మార్చుకుందని ఆరోపించారు. "రాహుల్ గాంధీ దేశానికి సంబంధించిన కీలక సమస్యలను ప్రశ్నిస్తున్నందుకు ఆయనపై కేంద్రం కక్ష కట్టి కేసులు పెడుతోంది. ఇది ప్రజాస్వామ్యంపై నేరుగా దాడి. కాంగ్రెస్ పార్టీ భయపడదు, వెనక్కి తగ్గదు," అని జితేందర్ హితవు పలికారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు, సేవాదళ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్న ఈ నిరసనలో బీజేపీ వ్యతిరేక నినాదాలు చేస్తూ వాతావరణాన్ని ప్రకంపింపజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతు సమస్యలపై స్పందించకుండా ప్రతిపక్షాలపై కేసులు వేయడంలో మునిగిపోయిందని విమర్శించారు. ఈ నిరసనలో రాష్ట్ర సేవాదళ ప్రధాన నాయకులు, యువజన నేతలు, మహిళా కార్యకర్తలు పాల్గొని, రాహుల్, సోనియా గాంధీలకు మద్దతుగా ఐక్యతను ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను నిలిపివేయాలని, ప్రతిపక్షాలపై దాడులను ఆపాలని డిమాండ్ చేశారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు కోర్టు తీర్పు బీజేపీ, మోదీ ప్రభుత్వానికి చెంపపెట్టు

**ఐఎన్ టీయుసి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, పటాన్ చేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోల్కూరు నరసింహారెడ్డి**

త్యాగశీలి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లకు మద్దతుగా బీజేపీ మోదీ ప్రభుత్వనికి వ్యతిరేకంగా బాబా సాహెబ్ అంబద్కర్ విగ్రహం వద్ద నిరసన దర్నా నిర్వహించారు . ఏఐసీసీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు పటాన్ చెరు పట్టణంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్ టీయుసి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోల్కూరు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ 1938 సంవత్సరంలో బ్రిటిష్ అగ్ర సామ్రాజ్యాన్ని ఎదుర్కొనడానికి భారతదేశ స్వతంత్రంలో ప్రజలందరినీ మమేకం చేయడానికి 5వేల మంది స్వతంత్ర సమరయోధుల చేత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గ నేషనల్ హెరాల్డ్ అనే పత్రికను స్థాపించి దేశంలోని ప్రజలందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి అనేకమైన ఉద్యమాలను నిర్వహించి పత్రిక రూపేనా భారత స్వతంత్రం పోరాటంలో అనేక నిర్బంధాలు ఎదుర్కొన్న పత్రిక నేషనల్ హెరాల్డ్ పత్రికది పత్రిక పాత్రికేయులది కూడా గొప్ప సాహసం అన్నారు.



ప్రస్తుతం అనేక అప్పుల్లో కూరుకుపోయిన ఆ సంస్థను ,ఉద్యోగస్తుల జీతభత్యాల కొరకు అప్పులను తీర్చడానికి ఆ సంస్థకు ఉన్న ఆస్తులను కొంత మేరకు అమ్మి సంస్థ పాత్రికేయుల సంక్షేమానికి నిధులు సమకూరుస్తుండగా మోడీ బిజెపి ప్రభుత్వం అక్రమంగా యూపీఏ మాజీ చైర్మన్ సోనియా గాంధీ పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పైన అక్రమ ఈడీ కేసులతో అనేక ఇబ్బందులు పాలు చేయగా ఢిల్లీ కోర్టు బుధవారం తీర్పు వెలువరిస్తూ అక్రమాలు జరిగినట్టు రుజువు లేనందున కేసు కొట్టేయడంతో బిజెపి మోడీ అమిత్ షా ఇద్దరి దుర్మార్గపు ఆలోచన బయటపడిందని అన్నారు . రాబోయే రోజుల్లో బిజెపి మోడీ ప్రభుత్వాన్ని ప్రజలందరూ పాతాళంలోకి నెట్టుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి ముదిరాజ్ సాయిలు ముదిరాజ్ రతన్ సింగ్ హమీద్ రాములు శ్రీనివాస్ ప్రవీణ్ శేఖర్ పాల్గొన్నారు.

# భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న నరేంద్ర మోడీ.. ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తాం

## యాదాద్రి భువనగిరిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి) :- కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్లుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై అక్రమాలపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు గురువారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టి, బిజెపి కార్యాలయం ముట్టడికి బయలుదేరే సందర్భంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేసి యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చి ప్రాణ త్యాగాలు చేసి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న గాంధీ కుటుంబాన్ని దోషులుగా చిత్రీకరించడానికి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఈడి సిబిఐ ఈసీని అడ్డుపెట్టుకొని, ఈదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబ సభ్యులైన సోనియా గాంధీ ని, రాహుల్ గాంధీ ని నేషనల్ హెరాల్డ్ కేసులో ఈరోజు చార్జి షీట్ వేయడాన్ని చాలా దురదృష్టకరమని,రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీకి బిజెపి కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలంతా సరైన బుద్ధి చెప్తారని, గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి దేశం కోసం సర్వత్యాగాలు చేసిన కుటుంబాన్ని, బిజెపి ప్రభుత్వం ఈరకంగా మీచేతిలోకి రాజ్యాంగాన్ని తీసుకొని మీ చేతిలోకి ఈడి, ఈసి, సిబిఐ, ప్రజాస్వామ్య పద్ధతిలో చట్టాలను అమలు చేసే వాళ్లను మీ చేతిలో పెట్టుకొని గాంధీ కుటుంబాన్ని బదలాం చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని, మీరు చేసే యొక్క ప్రయత్నం కూడా దేశ ప్రజలు నమ్మరని, బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయాలి.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలిని సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాడుతూ ఉంటే బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా గత పది ఏళ్ల నుండి నేషనల్ హెరాల్డ్ కేసును అడ్డుపెట్టుకొని ఈ విధమైన చర్యలు చేస్తే భారతదేశంలో ఉన్న పౌరులందరూ వ్యతిరేకిస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత నిరుద్యోగం పెరిగిపోతూ సామాన్య ప్రజలకు నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, మతాన్ని అడ్డుపెట్టుకొని కులాన్ని అడ్డుపెట్టుకొని మోడీ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని, ఈరోజు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ సైనికులు చేస్తున్న ధర్నాలో భాగంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లాలో బిజెపి కార్యాలయం ముట్టడి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్లు.. పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బర్రె జహంగీర్, డిసిసి డెలిగేట్,తంగేళ్లపల్లి రవికుమార్, నాయకులు కూర వెంకటేష్, పడిగెల ప్రదీప్, ఈరపాక నరసింహ, దర్గాయి హరిప్రసాద్, పిట్టల బాలరాజ్, శివకుమార్,రాచమల్ల రమేష్, మంచి కంటి కృష్ణమూర్తి, బీస్కుంట్ల సత్యనారాయణ, చిన్నగారి బాలరాజ్ పాల్గొన్నారు.

## సంగంబండ సర్పంచ్‌గా గవినోళ్ల సుమిత్రమ్మ



మక్తల్ డిసెంబర్ 18 వాయిస్ టుడే ప్రతినిధి: తల మండలంలోని సంగం బండ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గవినోళ్ల సుమిత్రమ్మ ఘన విజయం సాధించారు. ఏకంగా సమీప ప్రత్యర్థి పై 661 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మొత్తం పోలైన ఓట్లలో... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గవినోళ్ల సుమిత్రమ్మ కు. 1042 ఓట్లు, సమీప ప్రత్యర్థి లక్ష్మీ కి 381ఓట్లు, మరో అభ్యర్థి కళావతికి 97 ఓట్లు పడ్డాయి. మరోవైపు ఏకంగా పదికి పది వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు.సంగంబండ గ్రామ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో భారీ మెజార్టీ సాధించడంతో... కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ.. సంగం బండ గ్రామానికి సైనికుల పని చేస్తాను అన్నారు. సర్పంచ్ ఎలక్షన్లలో కలిసికట్టుగా పని చేసిన విధంగా రాబోయే ఎన్నికల్లో అందరం కలిసి పనిచేసే గెలిపించుకుంటామని అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి సంగంబండ గ్రామానికి పూర్తి అండదండలు అందిస్తున్నారని, మంత్రి సహకారంతో సంగంబండ ను రాష్ట్రంలో నే మోడల్ విలేజ్ గా తీర్చిదిద్దుకుందిమని అన్నారు. మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, బాల్ రెడ్డి, వార్డ్ సభ్యులు. ఉప 2.సర్పంచ్ సురేష్, 1.గోవిందమ్మ, 3.నరేందర్ రెడ్డి, 4.లక్ష్మి, 5.తిమ్మప్ప, 6.బాలరాజ్, 7. గుర్లపల్లి.సువర్ణ, 8.ఎ. వి.కృష్ణారెడ్డి 9. కె.నాగప్ప, 10.శ్రీలత, నాయకులు సత్యారెడ్డి, సుధాకర్ రెడ్డి, బలరాం రెడ్డి, కేశవరెడ్డి, బాల్ చందర్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి బలరాం రెడ్డి, సత్యారెడ్డి, బాలచందర్, మాజీ సర్పంచ్ కేశవరెడ్డి, సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, జి.జైపాల్ రెడ్డి. నాగిరెడ్డి, సుధాకర్ రెడ్డి, లింగారెడ్డి, బాలచందర్ రెడ్డి, బి రాజశేఖర్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఎల్ల లింగారెడ్డి, జి .భాస్కర్ రెడ్డి, పి సుదర్శన్ రెడ్డి, జి.అవంతి వెంకటేష్, పీ. బాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, అజయ్ రెడ్డి ,కుమార్ గ్రామస్తులు , మహిళలు, పవిత్ర, ఉమా, అరుణమ్మ, రాధా, నీలమ్మ, అనసూయ, సువర్ణ, శకుంతల,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రధాన రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి వినతి

### - భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి) :- తెలంగాణ రాష్ట్రంలోని భువనగిరి సమీపంలోని బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రధాన రైళ్లకు హాల్ట్ కల్పించాలని భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ జీ ని ఢిల్లీలో కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా బొమ్మాయిపల్లిని హాల్టింగ్ స్టేషన్‌గా ప్రకటించాలన్న ప్రజల దీర్ఘకాలిక డిమాండ్‌ను ఈ సందర్భంగా ఆయన కేంద్ర రైల్వే శాఖ మంత్రి ముందు ప్రస్తావించారు. భువనగిరి సమీపంలోని రెండవ రైల్వే స్టేషన్‌గా ఉన్న బొమ్మాయిపల్లి, సికింద్రాబాద్ నుంచి నడికుడి మీదుగా గుంటూరు వెళ్లే రైళ్లకు ముఖ్యమైన జంక్షన్ అయినప్పటికీ, ప్రస్తుతం అక్కడ ఏ ప్రధాన రైలుకూ హాల్ట్ లేకపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఎంపీ చామల తెలిపారు.

బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్‌కు సమీపంలోనే రోజుకు సుమారు లక్ష మంది భక్తులు దర్శించుకునే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయమైన స్వర్ణగిరి ఉన్నదని, అలాగే ఏఐఐఎంఎస్%-%బీబీనగర్ కేవలం 8 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కూడా సమీపంలోనే ఉన్నదని ఆయనగుర్తుచేశారు.బొమ్మాయిపల్లి స్టేషన్‌లో ప్రధాన రైళ్లకు హాల్ట్ కల్పిస్తే ప్రయాణికులు, భక్తులు, రోజువారీ ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ పేర్కొన్నారు. దీని ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకం, చేనేత%-%వస్త్ర వ్యాపారం, వ్యవసాయ మార్కెటింగ్, స్థానిక వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్‌ను ఆధునీకరణ చేసి అభివృద్ధి చేయాలని, వేచి ఉండే హాళ్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు,తాగునీటి సౌకర్యాలు,రిటైల్ స్టాళ్లు, వాహనాల పార్కింగ్ వంటి ప్రయాణికుల సౌకర్యాలు కల్పించాలని రైల్వే శాఖ మంత్రిని కోరారు. దీని ద్వారా రైల్వే శాఖకు అదనపు ఆదాయం కూడా సమకూరుతుందని తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భువనగిరి స్టేషన్‌కు అదనంగా బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్‌లో కూడా ప్రధాన రైళ్లకు హాల్ట్ కల్పించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.



## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం లో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై గౌరవనీయ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమావేశం దేవస్థానం అతిథి గృహంలో నిర్వహించారు. ప్రధాన ఆలయ రాజగోపురం నిర్మాణం, ఆలయ విస్తరణ పనులు, శ్రీ బద్ది పోచమ్మ ఆలయం నిర్మాణం, రాజగోపుర అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో విపులంగా చర్చించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత కాలపరిమితిలో పూర్తిచేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న నిత్య అన్నదానం భవనం, ఇతర అనుబంధ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే కొత్తగా నిర్మించబడుతున్న భవనాల వద్ద భక్తులకు సరిపడా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిర్మాణ భద్రత, డిజైన్, సాంకేతిక అంశాలపై నిపుణుల సూచనలు తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నారు.సమావేశంలో కె. రాము - సెక్షనల్ ఇంజనీర్ (SE), R వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ సమీక్ష సమావేశం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో కొనసాగుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై గౌరవనీయ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమావేశం దేవస్థానం అతిథి గృహంలో నిర్వహించారు. ప్రధాన ఆలయ రాజగోపురం నిర్మాణం, ఆలయ విస్తరణ పనులు, శ్రీ బద్ది పోచమ్మ ఆలయం నిర్మాణం, రాజగోపుర అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో విపులంగా చర్చించారు. నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత కాలపరిమితిలో పూర్తిచేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న నిత్య అన్నదానం భవనం, ఇతర అనుబంధ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే కొత్తగా నిర్మించబడుతున్న భవనాల వద్ద భక్తులకు సరిపడా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిర్మాణ భద్రత, డిజైన్, సాంకేతిక అంశాలపై నిపుణుల సూచనలు తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నారు.ఈ సమా వేశంలో కె. రాము - సెక్షనల్ ఇంజనీర్ (%ఙు), =ఁదీ%, కరీంనగర్,వి. నరసింహ చారి - ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (%జుఙు), =ఁదీ%, సిరిసిల్ల,శ్రీధర్ రెడ్డి - స్ట్రక్చరల్ కన్సల్టెంట్,రవీందర్ రెడ్డి - స్పెషల్ ఆఫీసర్ (భవన విభాగం -) డీఈఈ శాంతయ్య - =ఁదీ% విభాగం, భవనాల కాంట్రాక్టర్లు,ఈ సమావేశంలో దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి, ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జి. అశోక్ , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం తమ దర్యాప్తు సంస్థలతో వేధించడంతో నిరసన

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాలు

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్(ఈ డి) దాఖలు చేసిన ఛార్జిసీటు ను డిల్లీ హై కోర్టు పరిగణలోకి తీసుకోక పోవడం స్వాగతిస్తూ కేంద్ర ప్రభుత్వం తమ దర్యాప్తు సంస్థలతో రాహుల్ గాంధీ సోనియా గాంధీ లను వేధించ డాన్ని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి కార్యాలయం ఎదుట రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, గ్రంథలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మెన్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఈడి దాఖలు చేసిన చార్జి సీటు ను ఢిల్లీ హై కోర్టు పరిగణలోకి తీసుకోక పోవడం మోడీ,అమిత్ షా లకు చెంపపెట్టు లాంటిది.మోడీ,అమిత్ షా దర్యాప్తు సంస్థలను తమ ప్రతీకార రాజకీయాల కోసం వాడు కుంటున్నారు.ప్రశ్నించే గొంతలను మోడీ ప్రభుత్వం అణిచి వేస్తుంది.సోనియా గాంధీ ప్రధాని పదవి చేపట్టే అవకాశం ఉన్న వదులుకున్నారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత్ర ఏంటి.పేద ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకం రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుంది.ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ నిర్వీర్యం చేస్తోంది.పేద ప్రజల నోటి బుక్క ను కేంద్రం లాక్కుంటుంది.. శ్రీ రాముడు అందరి వాడు కానీ బీజేపీ కేవలం రాజకీయాల కోసమే వాడు కొంటుంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ స్థానం ఏంటో అందరికి తెలిసిందే.స్థానిక ఎన్నికల్లో ఇండిపెండెంట్లను దాటి నాలుగవ స్థానానికి పరిమితం అయ్యింది.కానీ కొందరు బీజేపీ నాయకులు వాపును చూసి బలుపు అనుకుంటున్నారు.మోడీ గద్దె దిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. అసలు స్వాతంత్ర్య ఉద్యమంతో ఏ మాత్రం సంబందం లేని బీజేపీ స్వతంత్ర%శీ% నాటి పత్రిక పై మాట్లాడడం దారుణం.బీజేపీ రాహులు గాంధీ, సోనియా గాంధీ పై చేస్తున్న ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నా%శీ%. అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో సెంచరీ కొట్టిన బీజేపీ

## - బండి సంజయ్ నేతృత్వంలో కమలం పార్టీ అద్భుత విజయం

కరీంనగర్ : తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కమలం పార్టీ ఘనవిజయం సాధించింది. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగిన మూడు దశల ఎన్నికల్లో బీజేపీ 100కి పైగా సర్పంచ్ స్థానాలను గెలుచుకుని చరిత్ర సృష్టించింది. గ్రామీణ స్థాయిలో పార్టీ ప్రభావం గణనీయంగా పెరిగిందని నేతలు పేర్కొన్నారు.

మొదటి దశలో 160 గ్రామాల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులను నిలబెట్టగా వారిలో 43 మంది విజయాన్ని సాధించగా, మరొక 7 మంది ఇండిపెండెంట్లు బీజేపీలో చేరారు. రెండో దశలో 98 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 29 స్థానాలను కైవసం చేసుకుని, మరిన్ని రెండు ఏకగ్రీవ స్థానాలను పొందింది. మూడో దశలో 112 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 32 స్థానాల్లో విజయం సాధించింది.

ఈ మూడు దశల్లో మొత్తం 410 స్థానాల్లో అభ్యర్థులను బరిలో దింపిన బీజేపీ ు 113 సీట్లు గెలుచుకుని, ఇంకో ఇండిపెండెంట్ %డ% ఇతర అభ్యర్థుల చేరికతో మొత్తం సంఖ్య 118కి చేరింది. వచ్చే రోజుల్లో మరికొన్ని సర్పంచులు బీజేపీలో చేరే అవకాశం పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**బండికి బలం పెరిగింది**

కేంద్రమంత్రి బండి సంజయ్ నాయకత్వం, పార్టీ కార్యకర్తల శ్రమ, గ్రామస్థాయిలో బీజేపీ విస్తరణ ు ఇవే విజయానికి కారణమని నేతలు భావిస్తున్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో కేవలం 22 స్థానాలు మాత్రమే తెచ్చుకున్న బీజేపీ ఈసారి శతక విజయం సాధించడం చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది.

గెలిచిన అభ్యర్థులందరికీ బండి సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీలో చేరుతున్న ఇండిపెండెంట్, ఇతర పార్టీల సర్పంచులను కూడా పార్టీ అధికారికంగా ఆహ్వానించనున్నట్లు ఆయన ప్రకటించారు. గ్రామాల అభివృద్ధికి ఎంపీ లాడ్స్, కేంద్ర నిధులు మరియు సీఎస్ఆర్ నిధులను వినియోగిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ వర్గాల మేరకు ు 30 మంది స్వతంత్ర సర్పంచులు బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉండగా, కొన్ని బీఆర్ఎస్ వర్గాలతో కూడా చర్చలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. విజయోత్సాహంలో ఉన్న బీజేపీ, రాబోయే శాసనసభ ఎన్నికల్లో గ్రామీణ బలం కీలకపాత్ర పోషిస్తుందని పార్టీ అంచనా.



## జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, పథకాల పనితీరుపై సమీక్ష

రాజన్న సిరిసిల్ల జిల్లా డిసెంబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత బోయినపల్లి మండలంలోని విలాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును, బోయిన పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను కేంద్ర ఆరోగ్య పథకాల పనితీరుపై సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినారు. గర్భిణీ స్త్రీల నమోదు, మొదటి చెకప్ వివరాలు, సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రమాదకర సంకేతాలు గల గర్భిణీ స్త్రీలను గుర్తించి ( ఐఎఫ్ఎ మాత్) హెచ్ ఎం ఐ ఎస్ ఆన్లైన్లో నమోదు కార్యక్రమంపై, ఆడపిల్లల జననాలు (సెక్స్ రేషియో) తక్కువగా ఉండడానికి కారణాలపై సమీక్షించి, లక్ష్యాలు సాధించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని సూచించి నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత, పి ఓ ఎం హెచ్ ఎన్. డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ అనిత, డాక్టర్ నయీమా, బోయినపల్లి, విలాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాదు..

**వైద్య విద్యకు పెద్దపీట వేసిన కేసీఆర్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్ల ఆత్మహత్య**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, వాయిస్ టుడే: ప్రతిభ ఉంటే పేదరికం అడ్డు కాదని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ కు చెందిన ఆటో డ్రైవర్ మేకల రమేష్ కుమార్తె హర్షిణి వైద్య విద్యలో పీజీ రేడియాలజీ విభాగంలో సీటు సాధించగా భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం హర్షిణిని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని మేకల హర్షిణి నిరూపించిందన్నారు.

తెలంగాణలో వైద్య విద్యకు పెద్దపీట వేసింది కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. జిల్లాకో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. మేకల రమేష్ కు త్రిచక్ర పాదుపు పరస్పర సహకార సంఘం అండగా ఉందని తెలిపారు. ఒకరి కోసం అందరూ అందరి కోసం ఒక్కరు అనే నినాదంతో త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం ఏర్పడి విజయవంతంగా కొనసాగుతుందని ప్రశంసించారు. ఆటో డ్రైవర్ల పిల్లల విద్యాభివృద్ధికి,వ్యక్తిగత అవసరాలకు త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం రుణ సదుపాయాన్ని అందిస్తూ వారికి అండదండగా నిలుస్తోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలో వందల సంఖ్యలో ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఉపాధి కరువైందని వినయ్ భాస్కర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు,మాజీ కార్పొరేటర్ ఉడతల సారంగపాణి,కుసుమ లక్ష్మీనారాయణ,త్రిచక్ర పొదుపు పరస్పర సహకార సంఘం బాధ్యులు రవీందర్ రెడ్డి,ఈసంపెల్లి సంజీవ్,మడికొండ బాబు,జిలకర స్వామి,చీకటి కుమార్,బీఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్,మిట్టపెల్లి రమేష్, జేకే, రమేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.



## ధర్నా ఎందుకు చేస్తున్నారో.. కాంగ్రెస్ పార్టీ వారికే తెలియదు

**రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 18: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం లోని బిజెపి కార్యాలయం సమీపం లో జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ,ఈ రోజు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయాల ముందు ధర్నా చేయాలని పిలుపు నిచ్చిందట. అది ఎందుకో కాంగ్రెస్ పార్టీ వాళ్ళ కే తెలియదు. ఈరోజు నేషనల్ హెరాల్డ్ కేసు ఏదైతే ఉందో అది వేసిన వ్యక్తి సుబ్రహ్మణ్యస్వామి దానికి బిజెపి పార్టీకి ఏమైనా సంబంధం ఉందా? లేదు. సుప్రీం కోర్టు ధర్మాసనం ఏం ఆర్డర్ ఇచ్చిందంటే ఒక్క ప్రైవేటు వ్యక్తి కేసు వేసిండో అందులో సుప్రీంకోర్టు ఏం ఆర్డర్ ఇచ్చింది. ప్రభుత్వ సంస్థల ద్వారా విచారణ చేయమని ఆర్డర్ ఇస్తే ప్రభుత్వ సంస్థలైన ఈడి దానికి సంబంధించిన సంస్థలు విచారణ ప్రారంభించాయి. అందులో భాగంగా ఆ విచారణలో ఉన్న వ్యక్తికి విచారణకు రావాలని నోటీస్ జారీ చేశాయి. ఆ నోటి జారీ చేసిన విధానం ఏంది అయితే ఉన్నదో.. ఎఫ్ఐఆర్ కాకుండా ఆ నోటీస్ జారీ చేయగా.. ఎఫైర్ చేసి జారీ చేయాలని నోటీసు ఇవ్వాలని కోర్టు పేర్కొంది. దానికి ధర్నాలు ఎందుకో నాకు అర్థం కాలే. ఆ కేసులో నిర్దోసులుగా కేసు గెలిస్తే సంబరాలు చేసుకోవాలి కానీ.. ఈ ధర్నాలు ఎందుకు అర్థం కాలేదు అంటూ మండిపడ్డారు. అధికార దుర్వి నియో గ్యానికి పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ తీరు ను తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా చేస్తే బిజెపి నాయకుల ను పార్టీ కార్యాలయం లో బంధించడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు అరెస్టు చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లు పొన్నాల తిరుపతి రెడ్డి,సిరికొండ శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, జిల్లా కోశాధికారి ఆసాని రామలింగారెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ ,సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ కొనరావుపేట మండలం మిరాల్కర్ బాలాజీ (ధర్మారం గ్రామ సర్పంచ్ ) వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజయేందర్ ,సిరిసిల్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు వైశాలి, జిల్లా ,రాష్ట్ర అధికార ప్రతినిధులు,బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ నేతలపై చేస్తున్న కుట్రలను తిప్పికొడతాం

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం**



కరీంనగర్, డిసెంబర్ 18(వాయిస్ టుడే): నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీలను కుట్రపూరితంగా వేధింపులకు గురి చేయడంతో పాటు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం పట్ల బిజెపి కార్యాలయాల ఎదుట నిరసన చేపట్టాలని ఏఐసీసీ పిలుపు మేరకు చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నారని కరీంనగర్ పోలీసులు వారిని అడ్డుకుని గృహ నిర్బంధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో కోర్టులు కాంగ్రెస్ అగ్ర నేతల ప్రమేయం లేదని తీర్పు ఇచ్చిందనిఅయినప్పటికీ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈడి సిబిఐ లను జేబు సంస్థలుగా వాడుకుంటూ రాజకీయంగా వారిని అణగదొక్కాలని ప్రతీకార చర్యలకు పాల్పడుతూ మానసిక క్షోభకు గురిచేస్తున్నారని తెలిపారు.ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడితే కాంగ్రెస్ శ్రేణులు బిజెపి నాయకులను ప్రజా క్షేత్రంలో తిరగనివ్వబోమని ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.బీజేపీ పార్టీ ఆఫీసు ముట్టడిలో నగర కాంగ్రెస్ అధ్యకుడు వైద్యుల అంజన్ కుమార్,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బీజేపీ

**సోనియాగాంధీ,రాహుల్ గాంధీలపై బిజేపి ఈడీ ద్వారా వేధింపులు**

**నేషనల్ హెరాల్డ్ కేసుపై కాంగ్రెస్ పార్టీ నిరసన ర్యాలీ**






హనుమకొండ, వాయిస్ టుడే: ప్రతిపక్షాల గొంతులను అణిచేందుకు బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీ రాజకీయ కక్షతో ఏఐసీసీ అగ్ర నేతలు సోనియాగాంధీ,రాహుల్ గాంధీ లపై ఈడీ ద్వారా వేధింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆ కేసుల్లో ఢిల్లీ కోర్టు ఈడీ చర్యలను తప్పుబట్టిన అంశాలను ప్రజలకు వివరించేందుకు గురువారం హనుమకొండలో ర్యాలీ చేపట్టారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నాయకత్వంలో హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈడీ చర్యలపై గంభీరమైన ప్రశ్నలు లేవనెత్తాయని తెలిపారు. ర్యాలీ సందర్భంగా పోలీసులు జోక్యం చేసుకుని కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఈ.వి.శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్, మునిసిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు జక్కుల రవీందర్,విజయ శ్రీ రజాలీ,మామిండ్ల రాజు,దేవరకొండ విజయలక్ష్మి సురేందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్,అంకుస్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ,పులి అనిల్,బిసి సెల్ చైర్మన్ విక్రమ్,గుంటి స్వప్న,సమత,నసీం జా,మహిళా నాయకులు,డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత

**ముట్టడికి యత్నించిన కాంగ్రెస్**

**కాంగ్రెస్, బిజెపి శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం.హెూరా హెూరీగా నినాదాలు.**

కరీంనగర్,డిసెంబర్ 18(వాయిస్ టుడే):కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణులు పార్లమెంట్ కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా బిజెపి,కాంగ్రెస్ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదంజరిగింది. ఇరు పార్టీలు హెూరా హెూరీగా నినాదాలు చేశారు.అనంతరం కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయ ముట్టడికి బిజెపి శ్రేణులు బయలుదేరడం తో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు.పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి కాంగ్రెస్,బిజెపి నేతలను పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బిజెపి నేతలు మాజీ మేయర్,యాదగిరి సునీల్ రావు,పార్లమెంటు కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు,మాజీ ఎంపీపీ వాసాల రమేష్ కాంగ్రెస్ వ్యవహరించిన తీరుపై మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకోపోయిందనే విషయాన్ని కాంగ్రెస్ గుర్తించాలన్నారు.బిజెపి ప్రతీకార రాజకీయాలు చేస్తుందని కాంగ్రెస్ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసు 2008 ప్రారంభమైందని,ఆ సమయంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం లేదనే విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.కాంగ్రెస్ నాయకులు బిజెపిపై చేస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్నవేనన్నారు.కాంగ్రెస్ ఈ కేసును రాజకీయ రంగు పులిమీ లబ్ది పొందాలనుకోవడం.మూర?త్వం అన్నారు.డూప్లికేట్ గాంధీ వారసులకు మద్దతిచ్చే నాయకులకు సిగ్గుండాలన్నారు.బిజెపితో ఇలాంటి రాజకీయ ఆటలాడితే తగిన గుణపాఠం చెబుతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.




## యూనివర్సిటీ సమావేశాలను విజయవంతం చేయాలి : ఎబివిపి

కరీంనగర్,డిసెంబర్18(వాయిస్ టుడే): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ శాతవాహన యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు.ఇందులో భాగంగా శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఉమేష్,ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ చేతుల మీదుగా విశ్వవిద్యాలయాల విద్యార్థుల సమ్మేళనం పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 22,23 కాకతీయ విశ్వవిద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల విద్యార్థుల సమావేశాలను నిర్వహించబోతున్నామని ప్రతి ఒక్క విద్యార్థి భాగస్వాములై విద్యారంగంలో చేర్చాల్సిన మార్పులను,ఎన్ఈపి, వికసిత భారత్ సంబంధించిన అంశాల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్రంలో ఉన్న ఉన్నత అధికారులుఅతిథులుగా వచ్చి విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్లకు దిశ నిర్దేశం చేసి ప్రభుత్వ యూనివర్సిటీల విద్య మరింత బలోపేతం చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కావున ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు అందరూ హాజరై కాకతీయ విశ్వవిద్యాలయంలో జరగబోయే విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.శాతవాహన ఈ విశ్వ విద్యాలయాన్ని మరింత బలోపేతం చేయడం కోసం మనమంతా కలిసి సమా లోచనలో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు,నగర కార్యకర్తలు విశ్వవిద్యాలయ కార్యకర్తలు,నందు, నందిని ప్రదీప్,శ్రీజ పాల్గొన్నారు.

## అక్రమ కేసులతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు

**రాజకీయంగా ఎదుర్కోలేకనే ఆధారాలు లేకున్నా ఈడితో బెదిరింపులు..**

**కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి ఆరోపణ..**



చిగురుమామిడి, డిసెంబర్ 18(వాయిస్ టుడే): అక్రమ కేసులతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో విలేకరుల సమావేశంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మైహిపాల్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడి ద్వారా సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజకీయ కక్షతో అక్రమ కేసులు పెట్టి వేధిస్తుందన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే ఎలాంటి ఆధారాలు లేకున్నా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కుటుంబాన్ని వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. స్వతంత్ర ఉద్యమ కాలంలో నెహ్రూ కుటుంబము స్థాపించిన నేషనల్ హెరాల్డ్ పత్రికను కాపాడేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో విరాళాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఆర్మీ వేధిస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇలాంటి కక్షపూరితమైన చర్యలు మానుకొని రాజకీయంగా ఎదుర్కోవాలని డిమాండ్ చేశారు. దేశానికి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఎంతో చేస్తున్నారని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడుతున్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీని పేరును తొలగిస్తూ వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీబికా మిషన్ గా పేరు మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో బిల్లు ప్రవేశపెట్టిందని, వాటి పేర్లు మార్చడాన్ని మహిపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మహాత్మ గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని మార్చడం చాలా దారుణమని, గాంధీజీతో ఉన్న పేర్లు మార్చాల్సిన అవసరం ఏమి వచ్చిందని మహిపాల్ రెడ్డి మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని లేనిపక్షంలో తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని మైహిపాల్ రెడ్డి తెలిపారు.

## గ్రామాభివృద్ధిపై దృష్టిపెట్టాలి

### జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్య రావు

ఝరాసంగం డిసెంబర్ 18 : ఝరాసంగం మండల పరిధిలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడిన వివరాలు పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున సర్పంచులుగా గెలిచిన అభ్యర్థులను జహీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో సన్మానించారు. మొత్తం 33 పంచాయతీలకు గాను 15 పంచాయతీలను బీఆర్ఎస్ గెలుచుకోవడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఈ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గెలిచిన ప్రతినిధులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు.

సర్పంచ్ రాయకోటి వినోద, ఉప సర్పంచ్ గడ్డం మమత. పాల్గొన్న నాయకులు: మాజీ సర్పంచ్ జగదీశ్వర్, మాజీ ఎంపీపీ సంగీత సంగమేశ్వర్, మాజీ ఎంపీటీసీ రజిని ప్రియ సంతోష్ పాటిల్, మరియు ఏజాజ్ బాబా, శ్రీనివాస్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు సర్పంచిగా చేసిన సేవలకు నేడు సర్పంచ్ గా భారీ విజయం

### ప్రజా సేవకు పట్టం కట్టిన పందిళ్ళ గ్రామ ప్రజలు



హుస్నాబాద్ వాయిస్ టుడే డిసెంబర్ 18 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామ సర్పంచ్ గా తోడేటి రమేష్ బరిలో నిలిచి గ్రామ ప్రజల మన్ననలు పొందుతూ గ్రామ సర్పంచ్ గా 580ఓట్ల మెజార్టీతొ గెలుపొందారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత సర్పంచ్ గా ఉన్న కాలంలో పందిల్ల గ్రామంలో ప్రతి వీధిలో వెలుగులు వెలిగాయని త్రాగునీరు లేని ఇండ్లకు నీటి ప్రవాహం చేరిందన్నారు.చెత్త కాలుష్యానికి చెక్ పెట్టి శుభ్రతను పెంచామని,గ్రామంలోని ప్రతి కుటుంబం సంతోషంలో భాగస్వాములయ్యామన్నారు.పందిల్ల ఒకప్పుడు వెనుకబడిన గ్రామమని ఇప్పుడు చుట్టుప్రక్కలకు ఆదర్శంగా అభివృద్ధి చేశానన్నారు.నిరుపేదలకు చేయూతనివ్వడం,ఆపద సమయములో ప్రజలకు ముందుండముతొ గ్రామ ప్రజలు ఆశీర్వదించారన్నారు. గత అభివృద్ధిని చూసి గ్రామ ప్రజలు మళ్ళీ అభివృద్ధి కోసం మరోసారి అవకాశం గెలిపించి ఇచ్చారని ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయనన్నారు .అర్హులైన వారికి రేషన్ కార్డులు, వివిధ పెన్షండ్లు, ప్రభుత్వ ఇండ్లు ఇప్పిస్తానని.పందిల్ల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్ర స్థాయిలో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానన్నారు.సర్పంచ్ గా గెలిపించిన ప్రజలకు తనకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఎస్పి కోనరావుపేట మండల అధ్యక్షుడు

### జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 18 : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో బహుజన్ సమాజ్ పార్టీ కి భారీ షాక్ తగిలింది. బిఎస్పి మండల అధ్యక్షుడు కుమ్మరి దేవదాస్ ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వేములవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షం లో ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దేవదాస్ కు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై పార్టీ లో చేరినట్లు అయన తెలిపారు. మండలంలోని ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామి ని అవుతానని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ సముచిత స్థానం ఉంటుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా సమస్య ల పరిష్కారమే లక్ష్యంగా అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ హవా

## - ఈటల చరిస్మాతో నియోజకవర్గంలో బీజేపీకి మెజారిటీ సర్పంచ్ స్థానాలు

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



జమ్మికుంట డిసెంబర్ 18 (వాయిస్ టుడే): ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి తన సత్తాను చాటుకుందని,మెజార్టీ సర్పంచ్ స్థానాలు సాధించి మరోసారి బిజెపికి తిరుగు లేదని నిరూపించుకుందని బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ లు అన్నారు. జమ్మికుంట లో బీజేపీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అధ్యర్థులు పెద్దఎత్తున ఘన విజయం సాధించారని,కొన్ని గ్రామాల్లో బీజేపీ మద్దతుతో కూడా సర్పంచులు గెలిచారని వారు తెలిపారు. ముఖ్యంగా ఈటల రాజేందర్ కు హుజురాబాద్ నియోజకవర్గంతో ఉన్న అనుబంధంతో ఆయన సపోర్ట్ చేసిన అభ్యర్థులను ప్రజలు అధిక స్థానాల్లో గెలిపించి ఆశీర్వదించారని, హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఎల్లప్పుడూ ఈటల రాజేందర్ గారికి అండగా, బీజేపి వైపు వుంటారణడానికి సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన తీర్పే నిదర్శనం అని బీజేపీ నాయకులు తెలిపారు. ఈటల రాజేందర్ పైన హుజూరాబాద్ నియోజక వర్గ ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచిన సర్పంచులు గొప్పగా పనిచేయాలని వారు కోరారు. ప్రతిపక్ష పార్టీలు పనికట్టుకుని ఈటల రాజేందర్ పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇవి ఎక్కువ రోజులు నడవవని వీటిని ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. కొన్ని పత్రికలు, పెడ్ సోషల్ మీడియా సంస్థలు పని కట్టుకుని ఈటల రాజేందర్ పైన విష ప్రచారాలు చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని, వాస్తవాలు తెలుసుకొని రాయాలని, అప్పుడే పత్రికల పట్ల ప్రజలకు విశ్వాసం కలుగుతుందని బీజేపీ నాయకులు సూచించారు. హుజూరాబాద్ నియోజక వర్గ బీజేపీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన చిగురుమామిడి స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ తన విధులను మరిచి అక్కడ సర్పంచ్ గా పోటీ చేసిన ఒక అభ్యర్థికి మద్దతుగా వారి ఇంటికి వెళ్లి కూర్చోవడం జరిగిందని, ఆక్కడ ఎం జరిగిందో కానీ బయటకు వచ్చిన తర్వాత ఆ పోలీస్ అధికారి బిజెపి బలపరిచిన అభ్యర్థి రాములు ఇంటి దగ్గర పోలీస్ ఫోర్స్ పెట్టి మా అభ్యర్థిని బయటకు రాకుండా అడ్డుకున్నాడని గౌతమ్ రెడ్డి ఆరోపించాడు. వెంటనే దీనిపైన పోలీస్ అధికారులు విచారణ జరిపి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్,బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్, మహిళా మోర్చా నాయకురాలు రమా రెడ్డి, ఇటుకాల స్వరూప, శనిగరం సర్పంచ్ కొత్తపల్లి రాజు, గుండేడు సర్పంచ్ మేకల సుజాత రవి, భీంపల్లి ఉప సర్పంచ్ మునిగే రాజు, మౌటం వెంకటేష్ కొమ్ము అశోక్,పల్లపు రవి,మోతే స్వామి,రవిచెందర్ రెడ్డి,మోడెమ్ రాజు, ఉడుగుల రవి, ఉడుగుల మహేందర్, కొండపర్తి ప్రవీణ్ బొజ్జ శరత్,గోవింద రెడ్డి, పోడేటి అనిల్ పసునుటి శివ,బల్సుకూరి సురేష్,గుర్రపు పరశురామ్,నాగపూరి విజయ్,సమ్మిరెడ్డి,లల్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ పోతారం గ్రామ సర్పంచ్‌గా మామిడి చంద్రకళ

**ఉప సర్పంచ్‌గా బొమ్మగాని రాజకుమార్**

**ప్రజలు ఆశీర్వదించి గెలిపించారు వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం**

**సమస్యలను తీర్చేందుకు పూర్తి హామీ**

హుస్నాబాద్ (వాయిస్ టుడే) ప్రతినిధి డిసెంబర్18 : సిద్దిపేట జిల్లాజిల్లా హుస్నాబాద్ మండలం ఎస్ పోతారం గ్రామ సర్పంచ్ గా మామిడి చంద్రకళ ఉపసర్పంచిగా బొమ్మగాని రాజకుమార్ గెలుపొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రకళ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో సర్పంచ్ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని. పోతారం గ్రామంలో ఉన్న సమస్యలపై అవగాహన ఉందని గ్రామంలో ఏ సమస్య లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని అంతేకాకుండా చాలా సంవత్సరాల నుంచి ఉన్న సమస్యలు సంవత్సరంలోపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అత్యధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.మరియు గ్రామంలో పారిశుధ్య సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని అధిగమించేందుకు అధిక నిధులు కేటాయించి సమస్యను పరిష్కరిస్తానన్నారు. కోతుల బెడద లేకుండా చేస్తానని ప్రభుత్వ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకు వస్తా అన్నారుఅన్నారు.బతుకమ్మ కుంటను అభివృద్ధి చేస్తానని సీసీ రోడ్లని నిర్మాణం సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తానన్నారు. బస్టాండ్ ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తానని యువతకు నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీల ద్వారా ఉద్యోగ కల్పన చూపిస్తానన్నారు.అర్హులైన వారికి వికలాంగుల, వృద్యాప్త, వితంతువు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇండ్లు ఇప్పిస్తానన్నారు. అభివృద్ధి పథంలో తీసుకపోవడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని ప్రజలు ఏ సమయంలోనైనా నా తలుపు తడితే వారికి అందుబాటులను ఉంటారని తెలియజేశారు. నన్ను సర్పంచ్ గా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నానని ఐదు సంవత్సరాలు అభివృద్ధి అంటే ఏంటో చూపించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదించాలని తెలియజేశారు

## ఝరాసంగంలో ఎన్నికైన సర్పంచులు వీరే

ఝరాసంగం మండల కేంద్రమైన రెండవ విడతలో జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలు 33 పోటీ చేసిన అభ్యర్థులు గ్రామపంచాయతీలో గ్రామాల వారిగా పార్టీ చెందిన గెలుపొందిన అభ్యర్థులు వివరాలు

**ఝరాసంగం( వాయిస్ టుడే)**

1 బర్దిపూర్ ఎం. రాజు (బిఆర్ఎస్)
2 బీడకన్నె సిహెచ్. రవీందర్ (కాంగ్రెస్)
3 భోజ్య నాయక్ తండ బి. సుభాష్ (కాంగ్రెస్)
4 బొప్పనపల్లి అమృత్ (కాంగ్రెస్)
5 బోరేగావ్ నరేందర్ (బిఆర్ఎస్)
6 చిలేపల్లి పి. మల్లారెడ్డి (కాంగ్రెస్ – ఏకగ్రీవం)
7 చిలేపల్లి తండ సుశీల బాయి (కాంగ్రెస్ – ఏకగ్రీవం)
8 చీలి మామిడి పి. జయరాజ్ (బిఆర్ఎస్)
9 చిల్కెపల్లి దిలీప్ కుమార్ (కాంగ్రెస్)
10 దేవరంపల్లి పి. రవికుమార్ (కాంగ్రెస్)
11 ఏడాకులపల్లి పి. విష్ణువర్ధన్ రెడ్డి (కాంగ్రెస్)
12 ఈదులపల్లి పి. సంగమణి (బిఆర్ఎస్)
13 గంగాపూర్ షాజహాన్ (స్వతంత్ర)
14 గినియార్పల్లి కే. రాజేశ్వరి (కాంగ్రెస్)
15 గుంత మర్పల్లి ప్రియాంక (బిఆర్ఎస్)
16 జీర్లపల్లి ఎం. అమరేశ్వరి (బిఆర్ఎస్)
17 ఝరాసంగం వినోద్ (బిఆర్ఎస్)
18 జునేగావ్ బి. విజయ (బిఆర్ఎస్)
19 కక్కర్వాడ ఏ. హేమలత (కాంగ్రెస్)
20 కంబాలపల్లి డి. రాజు (బిఆర్ఎస్)
21 కప్పాడు కీర్తన పి. (కాంగ్రెస్)
22 కోల్కూర్ శివరాజ్ (కాంగ్రెస్)
23 క్రిష్టాపూర్ బి. వినోద (కాంగ్రెస్)
24 కుప్ప నగర్ ఎం. రాజ్ కుమార్ (కాంగ్రెస్)
25 మాతూర్ ఎం. మాధవి (బిఆర్ఎస్)
26 మేదపల్లి కే. అరుణ (కాంగ్రెస్)
27 నర్సాపూర్ పి. జైపాల్ రెడ్డి (బిఆర్ఎస్)
28 పొట్టిపల్లి ఈ. శ్యామల (బిఆర్ఎస్)
29 ప్యారవరం ఈ. నర్మదా రాణి (బిఆర్ఎస్)
30 సిద్ధాపూర్ ఎండి. షరీఫ్ (కాంగ్రెస్)
31 తుమ్మన్ పల్లి నాజియా అంజుమ్ (బిఆర్ఎస్)
32 వనంపల్లి ఎం. మల్లన్న (కాంగ్రెస్)
33 ఎల్గోయి లక్ష్మీ బాయి (కాంగ్రెస్)

# హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జయకేతనం



## సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ , వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 18 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈరోజు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నూతనంగా గెలిచిన సర్పంచ్ లు ,ఉప సర్పంచ్ లు ,వార్డు సభ్యులకు నా పక్షాన , ముఖ్యమంత్రి పక్షాన , పీసీసీ పక్షాన అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 173 సర్పంచ్ లు ఉంటే.. సైదాపూర్ మండలంలో 2 గ్రామాలకు ఎన్నికలు కాలేవు.. మొత్తం 171 గ్రామ పంచాయతీ లకు ఎన్నికలు జరిగాయి.. 171 సర్పంచ్ లకు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీ సొంతగా 108 మంది గెలిచారు..11 మంది ఇండిపెండెంట్ లు కాంగ్రెస్‌లోకి వస్తున్నారు.

నియోజకవర్గంలో మొత్తం 171 గ్రామ పంచాయతీ లకు 119 మంది కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు అవుతున్నారు. BRS 40 , బీజేపీ 10 , సీపీఐ 2 గ్రామ పంచాయతీ లు గెలిచాయి. సర్పంచ్ లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి తో విజయం సాధించారు. ప్రజా పాలన ప్రభుత్వలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆశీర్వదించారు..

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, రైతు భరోసా,రైతు రుణమాఫీ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉద్యోగాల భర్తీ ఇలా ఎన్నో పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో 80 శాతం కి పైగా పోలింగ్ జరిగిన గ్రామాలకు అభినందనలు..

ఈ మధ్య జూబ్లీహిల్స్ లో జరిగిన ఎన్నికల్లో సినీ యాక్టర్లు ,మొత్తం అధికార యంత్రంగా కదిలిన అక్కడ ఇంత పోలింగ్ కాలేకపోయింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రజాస్వామ్యం మీద విశ్వాసం తో ఓటింగ్ పెద్ద ఎత్తున తరలించారు..

గ్రామాల్లో వృద్ధులు ఓటు వేస్తేనే ఉన్నట్టు లేకపోతే లేనట్టు అనే విధంగా వ్యవహరించారు.. అందుకే పెద్ద ఎత్తున ఓటింగ్ జరిగింది. హుస్నాబాద్ నియోజకవర్గంలో విద్య,వైద్యం,ఉపాధి కల్పన , వ్యవసాయం , టూరిజం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం.. ప్రజలు ప్రజా సమస్యల పై వచ్చిన స్థానిక సర్పంచ్ లు మీ స్థాయిలో పరిష్కారం చేసే విధంగా ఉండాలి.

హుస్నాబాద్ మండలంలో 17 గ్రామ పంచాయతీ లు ఉంటే 13 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ,ఇద్దరు ఇండిపెండెంట్ లు గెలిచారు.. వారు కాంగ్రెస్ లోనే ఉన్నారు ఇక్కడ కాంగ్రెస్ పార్టీ 15 స్థానాలు గెలిచింది.. BRS రెండు స్థానాలు గెలిచింది..

అక్కన్న పేట మండలంలో 38 గ్రామ పంచాయతీ లకు 27 కాంగ్రెస్ పార్టీ గెలిచింది.. ఇద్దరు ఇండిపెండెంట్ లు మొత్తం కాంగ్రెస్ 29, , BRS% 7, బీజేపీ 1 గెలిచింది..

కోహెడ లో 27 గ్రామ పంచాయతీ లకు లో 17 కాంగ్రెస్ పార్టీ గెలిచింది ఒకరు ఇండిపెండెంట్ కలుపుకొని కాంగ్రెస్ 18 గెలిచింది %ఎతీం% 5, బీజేపీ 4 గెలిచింది..

చిగురు మామిడి లో 17 గ్రామ పంచాయతీ లకు 7 కాంగ్రెస్ పార్టీ ఒకటి ఇండిపెండెంట్ గెలిచింది.. 8 %ఎతీం%, ఒకటి బీజేపీ గెలిచింది..

సైదాపూర్ మండలంలో 27 గ్రామ పంచాయతీ లకు లో 19 కాంగ్రెస్ పార్టీ గెలిచింది.. 7 %ఎతీం%, ఒకటి బీజేపీ గెలిచింది..

భీమదేవరపల్లి లో 25 సర్పంచ్ లకు 15 కాంగ్రెస్ పార్టీ ముగ్గురు ఇండిపెండెంట్ గెలిచారు.. మొత్తం 18 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కాగా 4 %ఎతీం%,3 బీజేపీ గెలిచింది..

ఎలుకతుర్తి లో 20 గ్రామ పంచాయతీ లు ఉంటే 10 కాంగ్రెస్ ఇద్దరు ఇండిపెండెంట్ లు గెలవగా కాంగ్రెస్ 12 కాగా.. 7 %ఎతీం%, ఒకటి సీపీఐ గెలిచింది..

గెలిచిన సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు ,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు...

నియోజకవర్గం ను అన్ని గ్రామాలను అభివృధి చేస్తాం.. అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తాం..